ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం | 10 | మార్చి | 2025 | పేజీలు: 6

# ఈ రోజు నుండి యధావిధిగా ప్రజావాణి: జిల్లా కలెక్టర్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 09 (ప్రజా జ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయబడిన ప్రజావాణి కార్యక్రమం ఈరోజు నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఈ నెల 8వ తేదీన ముగియడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పైలట్ ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

## నేడు ఇచ్చోడ, సిరికొండలలో పైలెట్ ప్రాజెక్టు దరఖాస్తుల బహిరంగవిచారణ

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** పైలట్ ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవు తుంద ని, పైలట్ ప్రాజెక్టు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులకు నేడు ఇచ్చోడ, సిరికొండ మండల కేం ద్రా లలో బహిరంగ విచారణ చే పట్టి వాటిని పరిష్కరించను న్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణ, ఎల్ ఆర్ ఎ స్, యుడిఐడి, ఇంటర్ పరీ క్ష లు, వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు, పలు అంశాల పై ఆదివారం జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ..మిగతా 2లో

# ఘనంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలంకు వీడ్కోలు

## హెడ్ క్వార్టర్స్‌లో ప్రత్యేకంగా విధాయి పరేడ్

**గజమాలలతో సత్కరించి, పోలీసు అధికారులు వాహనం లాగి వీడ్కోలు**

**ఆనందం, దుఃఖం అన్ని భావాలతో జిల్లాను వీడుతున్నానని తెలిపిన జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**

**ఆదిలాబాద్ నుండి బదిలీపై వెళ్లనున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్**

**సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** బదిలీలు సర్వసాధారణమని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. జిల్లా హెడ్ క్వార్టర్స్ లో బదిలీ అయి న ఎస్పీ కి విధాయి పరేడ్ నిర్వ హించి పోలీసుల గౌరవ వంద నాలు సమర్పించి, గజ మాల లతో సత్కరించి వాహనంలో జిల్లా ఎస్పీ ని హెడ్ క్వార్టర్స్ గేట్ వరకు జిల్లా పోలీసు అధి కా రులందరూ సిబ్బందితో సహా ఏర్పాటు చేసిన తాడును లాగి సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో చేసిన సేవలు మరువలేని వని సిబ్బందిని విడిపోవడం బాధాకరమని అన్నారు. 14 నెలలపాటు చేసిన సేవలు జి ల్లా పోలీసులతో తన అనుబం ధాన్ని పంచుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసు సిబ్బందికి, డిపిఓ సిబ్బందికి పోలీసు ..మిగతా 3లో

# బుద్ధుని మార్గంలో నడుచుకోవాలి

## ఆల్ ఇండియా బుద్ధిష్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి భదంతె భంతే



**వాంకిడి,మార్చ్ 09( ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని వారం రోజులుగా కొనసాగిన బౌద్ధ ధమ్మ దీక్ష శ్రామినేర్ లో దీక్ష తీసుకొన్న శ్రామేనేర్లు రేపటి నుండి బుద్ధుడి మార్గంలో నడుచుకోవాలని అల్ ఇండియా బుద్ధిష్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగపూర్ భదంతె భంతే డామ్మ సారధి పర్గొన్నారు. ఆదివారం సాయంత్రం దమ్మ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఉపదే శించారు. బుద్ధుడి మార్గంలో నడుచుకోవడం వల్ల,అష్టాంగ మార్గం పాటించడం వల్ల జీవితంలో అత్యంత అందమైన జీవితం పొందుతారని అన్నారు.ఉపాసకులు పంచశీల్ ఆచరణ ద్వారా సుఖమయ జీవితం పొందుతారని పేలర్గొన్నారు.సమాజాన్ని ప్రభావితం చేసే పనులు చేసి మెప్పు పొందాలని అన్నారు.దీంతో సమాజంలో అభివృద్ధికి బాటలు వేయాలని,దీంతో మనలో ఐక్యత నిర్మాణం అవుతుందని ఆయన పేర్కొన్నారు.సమాజంలో ఉన్న చాలా మంది చదువుకొని పెద్ద ఉద్యోగాలు చెడుతున్నా సమాజానికి పనికి రాకుండా జీవిస్తున్నారని, దాంతో సమాజం ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధి చెందడానికి సమయం తీసుకుంటున్నాడని దీనిని మనమంతా ఐక్యంగ ఉండి శాంతంగా ఎదురించాలని అన్నారు.అనంతరం భిక్షువు ..మిగతా 3లో




## మహాసభలకు తరలి వెళ్లిన పద్మశాలి కుల బాంధవులు

**రామకృష్ణాపూర్, మార్చి 9(ప్రజాజ్యోతి):** మార్చి 9న ఆదివారం హైదరాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరగనున్న అఖిల భారత పద్మశాలి మహాసభలకు శుక్రవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. 17వ అఖిల భారత పద్మశాలి మహాసభలు 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహిస్తున్నట్లు, ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తదితర ప్రముఖులు హాజరవుతారని వారు తెలిపారు.పద్మశాలీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అన్ని రంగాల్లో వెనుకబడిన పద్మశాలీల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రోత్సహం కల్పించాలని, పద్మశాలీలకు తగిన గుర్తింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్

**బెజ్జూర్.మార్చి08(ప్రజాజ్యోతి):** క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓటములు సహజమని అదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్సీ , రాచకొండ శ్రీ వర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడలు ఆదివారం నాటికి ముగిశాయి. ఈ సందర్భంగా క్రికెట్ లో గెలుపొందిన బెజ్జూర్ విన్నర్ కాజా శంషుద్దీన్ టీం, కుకుడరన్నర్ సంజీవ్ టీం లకు బహుమతులను ఆదిలాబాద్ ఎమ్మెల్సీ విట్టల్ అందజేసిన సందర్భంగా మాట్లాడారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో నడవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు అయినా తెలిపారు. క్రీడలు శరీర దారుద్య తో పాటు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గణపతి, టిపిసిసి నెంబర్ హర్షద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, మాజీ జడ్పిటిసి పంద్రం పుష్పలత. మాజీ ఎంపీపీ డబ్బులు నానయ్య, మాజీ సర్పంచ్లు జగ్గా గౌడ్, కడపవిశ్వేశ్వర్ రావు, పెద్దల సుగుణ, కాంగ్రెస్ నాయకులు సామల రాజన్న, షణ్ముఖ, రేణిగుంట్ల పెంటయ్య, క్రీడల నిర్వాహకులు రాచకొండ ఆదర్శ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిరికొండకు ఇద్దరు ఎమ్మెల్యేలు రాక

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**సిరికొండ మార్చి 9, (ప్రజా జ్యోతి)** నేడు (సోమవారం) బోథ్ , ఖానాపూర్ ఇద్దరు ఎమ్మెల్యేలు సిరికొండ కు రానున్నారు. ఈ మేరకు వారిద్దరి సిరికొండ పర్య టన ఖరారు చేశారు. ఉదయం 10 గంటలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ ఎ మ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ లు, సిరికొండ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శం కుస్థాపన చేయనున్నట్లు మం డల నాయకులు తెలిపారు. ముందస్తు సమాచారం గ్రామస్తులకు, గ్రామ పెద్దలకు, యు వకులకు మండల బిఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు తె లియజేశారు. శంకుస్థాపన కా ర్యక్రమాలు చేస్తారని తెలిపా రు. పబ్లిక్ హెల్త్ సెంటర్, అంగ న్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన, ఆరోగ్య ఉప కేం ద్రానికి శంకుస్థాపన,ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు భూ మి పూజ కార్యక్రమం ఉన్నదని పేర్కొన్నారు.

# ప్రతి వ్యక్తి జీవిత బీమా పాలసి చేసుకుంటే ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది

### ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు అబు షాద్

**బెల్లంపల్లి, మార్చి 09(ప్రజాజ్యోతి)** తాండూర్ మండలం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంబందించిన ఆఫీసర్స్ రావడం జరిగింది వారితో మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవితం లో బీమా పాలసీ అనేది చాలా ముఖ్యమైనది వారి కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది అని అన్నారు ఇదే విదంగా తీర్యని మండలం కు చెందిన గంటి విల్సన్ అనే వ్యక్తి మంచిర్యాల బ్రాంచ్ లో 54507 రూపాయల పాలసీ తీసుకున్నారు రోడ్డు ప్రమాదం లో ఇటీవల మరణించారు నామిని అయినా అతని భార్య మాడవి ప్రమీలకు రూపాయలు 22,88,750 బీమా చెక్కును అందజేశారు పాలసీ తీసుకున్న 6 నెలల లోపు మరణం జరిగిందని వారు తెలిపారు మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సిరెన్స్ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో ఖాన్ ఖయే సుఫియా వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు అబు షాద్ మరియు శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ డి శ్రీనివాస్ రెడ్డి , ఏ జి ఏం అట్లా సురేష్, మంచిర్యాల డి ఏం గుండా రాజు, మంచిర్యాల ఆదిలాబాద్ మేనేజర్ నూనె శ్రీకాంత్ , ఎంప్లాయ్ పేట ప్రసాద్, డి ఓస్ బోరెం శివ శంకర్, తోట మహేష్, పాత్రికేయులు చార్మినార్ ఎక్స్ ప్రెస్ రాష్ట్ర ప్రతినిధి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.



# పైలట్ ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి...**



అధికారులతో స మావేశం నిర్వహించి, పలు సూచనలు, సలహాలు చేశారు. పైలెట్ ప్రజావాణి బహిరంగ వి చారణలో భాగంగా నేడు సో మవారం సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో నిర్వహించడం జ రుగుతుందని, బహిరంగ విచా రణ జరిపే చోట అన్ని మౌళిక వసతులు కల్పించాలని, షామి యానా, టెంట్, టేబుల్స్, కౌం టర్, త్రాగునీరు, చైర్స్, మైక్ అ రెంజ్ మెంట్స్ను తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని, వేసవిని దృష్టిలో ఉంచుకుని త్వరగా పై లెట్ ప్రజావాణి బహిరంగ వి చారణ కార్యక్రమాన్ని ప్రారం భించాలని, సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఆదిలా బాద్- ప్రజావాణి- పైలట్ క్యా టగిరిలో గ్రామీణ పేదరిక ని ర్మూలన సంస్థ (ఎస్ ఈఆర్ పి) ఆహార, పౌర సరఫరాల శాఖ పించన్లు జాతీయ కుటుంబ ప్ర యోజన 3 (ఎన్ ఎఫ్ బిఎస్), రేషన్ కార్డు,గ్యాస్ సబ్సిడీ గృ హనిర్మాణ శాఖ,ఇందిరమ్మ ఇండ్లు,వ్యవసాయ శాఖ,గిరి జన సంక్షేమ శాఖ,విద్యుత్ శా ఖ, పంట రుణ మాఫీ (2లక్షల లోపు) రైతు బీమా, పిఎం కిసా న్,వ్యక్తిగత అటవీ హక్కులుఎ (ఐఎఫ్ ఆర్), గృహజ్యోతి (ప్ర జాపాలన), విద్యుత్ సేవా స మస్యలుపరిష్కరించుకోవచ్చని తెలిపారు.సిరికొండ, ఇచ్చో డ మండల ప్రజలు బహిరంగ విచారణ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని పేర్కొ న్నారు. యుడిఐడి, ది వ్యాం గులకు సదరం సర్టిఫికెట్ బ దులు యూనిక్ డిజెబులీటీ ఐడీ జారీ చేయాల్సి ఉంటుం దని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డ్ జారీకి బదిలీ చేసేం దు కు ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలు పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులు ధ్రువీ కరించిన వైకల్య శాతంతో కూ డిన సదరం సర్టిఫికెట్ను యూ డీఐడీ పోర్ట ల్లో నమోదు చే యాలని, దివ్యాంగులకు సం బంధించి ఇతర వివరాలు సం పూర్ణంగా నమోదు చేయాల న్నారు. దివ్యాంగులకు కార్డు స్పీడ్పోస్ట్ ద్వారా ఇంటి అడ్రస్ కు వస్తుందన్నారు.నూతనంగా యూడీఐడీ కార్డుల కోసం మీ సేవ దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారు డీఆర్డీవో ద్వారా యూడీఐడీ జనరేట్ చేస్తారన్నారు. ఫిబ్రవరి 28 వరకు జారీచేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర స దుపాయాలను తెలంగాణలో దివ్యాంగులు పొందవచ్చన్నా రు.ఇతర రాష్ట్రాల్లో సౌకర్యాలు పొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరి అవుతుందని అన్నారు. యూడీఐడీ ద్వారా నే పెన్షన్ పొందాల్సి ఉంటుంద న్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులు, పంచా యతీ కార్యదర్శులు, వీవోఏ వో లు, సీసీ లు, ఎంపీడీవోలు, ఏడీఎంలకు యూడీఐడీ దర ఖాస్తుల నమోదు పై అవగా హ న ఉండాలని ఆన్నారు. ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ పై వే గం పెంచాలని మార్చి 31 లో గా రుసుము చెల్లించి 25 శా తం రాయితీ పొందేలా తగు చర్యలు చేపట్టాలని , దీనిపై ఎ క్కువ ప్రాధాన్యత నిచ్చి అవ గాహన కల్పించాలని 25 శా తం రాయితీ పొందేలా మున్సి పల్ , పంచాయితి శాఖలు ప్ర త్యేక చొరవ చూపాలని ఆన్నా రు. ఇంటర్మీడియెట్ పబ్లిక్ ఎ గ్జామ్స్ సందర్భంగా పరీక్ష కేం ద్రాలలో ఆన్ని మౌళిక సదుపా యాలు కల్పించాలని, ఎక్కడై నా విద్యుత్ సౌకర్యం లోఅంత రాయం ఏర్పడితే వెంటనే చ ర్యలు చేపట్టాలని, పరీక్షలు స జావుగా సాగేలా సంబంధిత అ ధికారులు జాగ్రత్తలు పాటించా లని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బోర్లు, పైప్ లైన్, తదితర చెడి పోతే వెంటనే మరమ్మత్తులు చేయించాలని, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. నీటి సమస్యల పై ప్రతి రో జూ గ్రామాల్లో పర్యవేక్షించి నీటి ఎద్దడి ఉన్నచోట నివారణా చ ర్యలు చేపట్టాలని ఎప్పటి కప్పుడు రిపోర్ట్ సమర్పిం చాలని ఆదేశించారు. టెలి కా న్ఫరెన్స్ లో ఐటిడిఏ పిఓ ఖు ష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, సీఈఓ , ఢిఆర్ డి ఓ, డిపిఓ, డిఎల్ పిఓ, ఎపి ఎం, తదితరులు ఉన్నారు.

# ప్రపంచం అంతా భారతదేశం వైపు చూస్తుంది





ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్నదని, హిందువుల పం డుగల పై ప్రపంచ మంతా చర్చ జరుగుతుందని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ తాటి గూడలో నూతన రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. అం తకు ముందు ఆలయంలో ప్ర త్యేక పూజలు నిర్వహించారు. సనాతన ధర్మం పై రీసెర్చ్ జరు గుతుందన్నారు. సనాతన ధ ర్మంలో పుట్టడం మనం చేసు కున్న అదృష్ట మన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండాలని పేర్కొన్నారు. కలిసి కట్టుగా ఆ లయ నిర్మాణం చేసుకున్న కా లనీ వాసుల కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి జెపి నాయకులు, నగేష్, సన్నీ, అశోక్ రెడ్డి, విశాల్, శివ పాల్గొ న్నారు.

# ఘనంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలంకు వీడ్కోలు






**మొదటి పేజీ తరువాయి...**

అధి కారులకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ ప్రత్యే కంగా ధన్యవాదాలు తెలియ జేశారు. ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీక రించినప్పటి నుండి అసాంఘి క కార్యకలాపాలను రూపుమా పడంలో, జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రత్యేకంగా కీలక పాత్ర పోషిం చారు. అదేవిధంగా శాంతి భ ద్రతల పరిరక్షణలో నిరంతరం కష్టపడుతూ పార్లమెంటు ఎన్ని కలను గణపతి, దుర్గాదేవి, రం జాన్ పండుగలను ప్రశాంత వా తావరణంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విపత్తు ల సమయంలో, ఆపత్కాల స మయంలో జిల్లా స్థాయిలోమొ దటిసారిగా 20 మంది పోలీసు సిబ్బందితో డిజాస్టర్ రెస్పాన్స్ ను స్థాపించి తనదైన ముద్రను ఆదిలాబాద్ జిల్లా లో ప్రారం భించారు. వరదలు, భూకంపా లు, అగ్ని ప్రమాదాలు సంభ వించినప్పుడు ఎన్ డి ఆర్ ఎ ఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ వచ్చే సమ యంలో జిల్లాలో సత్వరమే స్పందించి ప్రాణ నష్టం, ఆస్తి న ష్టం సంభవించకుండా ఈ డిడి ఆర్ ఎఫ్ బృందం పనిచేస్తుంది. ఆదివాసీలకై ప్రత్యేకంగా మా రు మూల గ్రామాలలో వైద్య శి బిరాలను ఏర్పాటు చేసి వైద్య సదుపాయాన్ని చేరువ చేశారు. శీతాకాల సమయంలో నిరుపే దలైన ఆదివాసులకు రెండు వే ల బ్లాంకెట్లను పంపిణీ చేసి స హాయపడటం జరిగిందని అ న్నారు. పోలీసులు మీకోసం లో భాగంగా ఆదివాసి యువ త క్రీడలలో, చదువులో ఆసక్తి ని పెంపొందించడానికి పుస్త కా లను, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసి ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తం గా వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని



పెంపొందించారు. సి బ్బందితో నిరంతరం సమీక్ష స మావేశాలను ఏర్పాటు చేసి పట్టణంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చే సుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతూ సిబ్బందికి మార్గద ర్శనం చేస్తూ ఉన్నారు. ఎన్నిక లను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసిన సందర్భంగా జాతీ య ఎన్నికల సంఘం తరఫున వచ్చిన ప్రశంసా పత్రాన్నిఅందు కున్నారు. సిబ్బందికి మును పె న్నడూ లేనటువంటి సౌకర్యా లను కల్పిస్తూ సిబ్బంది పని తనాన్ని మెరుగుపరిచేలా తన దైన ముద్రను జిల్లాలో ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పో తారం శ్రీనివాస్, సిహెచ్ నాగేం దర్, హసీబుల్ల, సిఐలు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సి బ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధుని మార్గంలో నడుచుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

చివర్ వితరణ నిర్వహించి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ద మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, ఎస్ ఎస్ డి జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్,మండల బౌద్ద మహా సభ అధ్యక్షులు జయరాం, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు దుర్గం హంసరాజు సమాజ అధ్యక్షులు కొబ్రాగాడే విలాస్,మహాత్మే రాజేంద్ర ప్రసాద్,నాయకులు, దుర్గం శ్యామ్ రావు దొండుజి,విజయ్ ఉప్రే, రోషన్ అరుణ్ శివాజీ, ప్రతాప్ ఇంద్రజిత్, రమేష్ రాజేశ్వర్ దుర్గం మనోజ్ జాడే రమేష్ దుర్గం చింటూ, బల్వంత్ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా
# గ్రామాల అభివృద్ధి
### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధుల ద్వారా గ్రామాలలో నెలకొన్న సమస్యలతో పాటు మౌలిక వసతులు కల్పనకు కృ షి చేస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పే ర్కొన్నారు. జైనథ్ మండలం న్యూ సాంగి, ఓల్డ్ సాంగి లలో మండలంలోని 8 లక్షల ఎన్ ఆ ర్ ఈజీఎస్ నిధులతో రహదారి నిర్మాణ పనులకు భూమి ఆ యన పూజ చేశారు. ఇటీవల ఎన్నికల కోడ్ రావడం కారణం గా అభివృద్ధి పనులు కొంత ఆలస్యం అయిందని పేర్కొన్నా రు. గ్రామాల నుండి జిల్లా కేం ద్రాలకు వెళ్లే రహదారుల అభి వృద్ధికి తో పాటు, గ్రామాల నుండి వ్యవసాయ క్షేత్రాలకు, రహదారులకు ఓ ప్రణాళిక రూ పొం దిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు క రుణాకర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నగే ష్, విశాల్, వెంకన్న, వైభవ్ త దితరులున్నారు.

## ముగ్గురు ఉపాధ్యాయుల
# సర్వీస్ రిమూవల్ వేటు
### కలెక్టర్ ఆదేశాల మేరకు ఉత్త ర్వులు జారీ చేసిన డిఈఓ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** ఆ ఉపాధ్యాయులపై జిల్లా కలె క్టర్ కన్నెర్ర చేశారు. విద్యార్థుల కు మంచి పాఠాలు బోధించి, బావి భారత పౌరులుగా విద్యా ర్థులను తీర్చిదిద్దాల్సిన ఉపా ధ్యాయులు విద్యార్థినీల పట్ల అనుచితంగా ప్రవర్తించినందు కు గట్టి చర్యలు తీసుకున్నారు. వారిని సర్వీస్ నుంచి రిమూవ్ చేస్తూ, మళ్లీ ఏ ఉద్యోగంలో కూడా చేరకుండా చర్యలు తీ సుకుంటూ ఆదేశాలు జారీ చే శారు. వివరాలు ఇలా ఉన్నా యి. అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని మో డల్ స్కూలులో కాంట్రాక్టు పద్ధ తి లో పనిచేస్తున్న ఒకేషనల్ టీచర్ గా పని చేస్తున్న కే అజ య్ అవార్ణి, గెస్ట్ టీచర్లుగా పని చేస్తున్న ఏ. జ్ఞానేశ్వర్, కె. ఉమే ష్ లు ఇటీవల విహారయాత్రకు వెళ్లినప్పుడు ఆ పాఠశాలకు చెందిన బాలికలతో అనుచి తంగా ప్రవర్తించారు. వీరు బా లికల పట్ల అనుచితంగా ప్రవ ర్తించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యా యి. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు. సంబంధిత అధి కారులు జరిపిన విచారణ లో అనుచితంగా ప్రవర్తించినట్లు తేలడంతో ఇక కలెక్టర్ వారిపై సీరియస్ యాక్షన్ తీసుకున్నా రు. వారిని సర్వీసు నుంచి తొ లగించాలని, మళ్లీ ఏ ప్రభుత్వ శాఖలో పని చేయకుండా చర్య లు తీసుకోవాలని జిల్లా విద్యా ధికారి ప్రణీతను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి ప్రణీత వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ శనివారం ఉత్తర్వు లు జారీ చేశారు.

# లారీని డీ కొన్న ప్రైవేటు బస్సు





## ముగ్గురు డ్రైవర్‌లు మృతి

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా రూరల్ మం డలం జందాపూర్ వద్ద జరిగిన ప్రమాద సంఘటనలో ముగ్గు రు మరణించారు. ఈ విష యం తెలుసిన వెంటనే సంఘ టన స్థలాన్ని ఉదయం జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ పరిశీ లించారు. ప్రమాదానికి గల కా రణాలను సిబ్బందిని అడిగి తె లు సుకున్నారు. ఈ ఘటన లో ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొన డంతో ఇద్దరు డ్రైవర్ లు అద నపు డ్రైవర్ సంఘటన స్థలం లోని మరణించారు .వారి వివ రాలు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని దాంతరి జిల్లా ప్రదీప్ శేషు (3 5), మద్య ప్రదేశ్ కు చెందిన లోచన్ శేషు( 32,)లు అక్కడిక క్కడే మృతి చెందారు.బస్సు హైదరాబాద్ నుండి వయా నా గపూర్, జబల్పూర్ వెళ్లే సంద ర్భంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ తో పాటుగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫణిదర్, జైనథ్ సీఐ డి సాయి నాథ్, ఎం టి ఓ టి మురళి, ఎస్సైలు సయ్యద్ ముజాహిద్ లు ఉన్నారు.

# ఎస్పీ గౌస్ ఆలంను సత్కరించిన ఎమ్మెల్యే పాయల





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 9, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ నుంచి బదిలీపై వెళ్తున్న జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సత్కరించారు. ఆదివారం ఆది లాబాద్ లోని ఎస్పీ క్యాంప్ కా ర్యాలయంలో ఎస్పీ గౌస్ ఆలం ని శాలువాతో సత్కరించి పు ష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీ గా జిల్లాలో ఆయన అందించి న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. గౌస్ ఆలం క రీంనగర్ సీపీ గా పదోన్నతి పొందడం పట్ల అభినందనలు తెలిపారు. ఆయన వెంట బీజే పి నాయకులు, మాజీ కౌన్సిల ర్లు తది తరులున్నారు.

# కన్నులపండువగా సాగుతున్న శ్రీనివాసుని బ్రహ్మోత్సవాలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్9 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలోని మహాలక్ష్మీ జ్యూలరీ మార్కెట్ లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరుని 19వ వార్షక బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన మూడవరోజు కార్యక్రమాలు కన్నులపండువగా సాగుతున్నాయి .నేడు ఆలయ అర్చకులు శ్రీ పాద్ యజ్ఞాచార్యులు చక్రవర్తుల సుదన్వాచార్యుల వేదమంత్రాలమధ్య ఉదయాత్పూర్వమే స్వామి వారికి అభిషేకం ,విశేష అర్చనలు ,నివేదన ,ద్రావిడ వేద పారాయణం ,శాత్తుమురై ,మంగళాశాసనము అనంతరం యాగశాల ప్రవేశం అనంతరం అగ్నిప్రతిష్ట చేసి పంచసూక్త హవనం ,మూలమంత్ర చతుర్వేద హవనం చేసి నిత్య బలిహరణం జరిపారు. సాయంకాలం ఆలయకమీటీ ,భక్తుల సమక్షంలో యజ్ఞాచార్యులు సుదన్వాచార్యులు బేరీపూజ నిర్వహించి శ్రీ నివాసునికి మహానివేదన ,హారతి శాత్తుమురై ,అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరన చేశారు.

# కనుమరుగవుతున్న పల్లెటూరి లోగిళ్లు

## “మాయమవుతున్న పల్లెటూరి సహజత్వం..మసకబారుతున్న మనుషుల మధ్య బంధుత్వం”

ఎప్పటికీ తరగని ప్రకృతి అందాలు.. ఎన్నటికి చెక్కుచెదరని బంధాలు.. ఆప్యాయతానురాగాలు పల్లెల సొంతం, ఎన్నేళ్ళు గడిచినా పల్లెతో మనకున్న బంధం చెదిరిపోనిది, పక్కింటి వాళ్ళ మాటలు, పొరుగింటి వారి పలకరింపులు, ఆప్యాయతలు, బంధాలు ,బంధుత్వాలు పల్లెల్లో కాక ఇంకెక్కడ ఉంటాయి.. ఏవైనా పండుగలు పబ్బాలు వచ్చినా బంధువులతో కలిసి ఉండడం పల్లెల సంప్రదాయం. పట్టణాలతో పోల్చితే చాలా వ్యత్యాసం ఉంటుంది. పట్టణాల్లో జీవించే వారి జీవన విధానంలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయి, అగ్గి పెట్టెలాంటి ఇల్లులు , గజి బిజి జీవితాలు,ఎవరితోనూ కలుపుగోలుగా ఉండక పోవడం,ఎవరి పని వారికి అన్నట్లుగా సాగుతుంది. పట్టణాల్లో ఎప్పుడూ కూడా ఒత్తిడి ,భయంతో వారి జీవన విధానం ఉంటుంది, మాట్లాడుకోవడానికి కనీసం ఒకరైనా ఉండని స్థితి, ఆప్యాయతలు, పలకరింపులు కూడా కనబడవు. అదే పల్లెల విషయానికొస్తే ఉదయం లేచిన దగ్గర నుంచి సాయంత్రం పొద్దుపోయేవరకు కూడా పొరుగు వారితోనే కాలం గడిచిపోతుంది, పల్లెముచ్చట్లు మురిపిస్తాయి,
అలాగే మైమరపిస్తాయి కూడా, తెల్లారినుంచి మనుషుల పలకరింపులు , ప్రకృతి గుబాళింపు లతో పల్లె వాతావరణం వుంటుంది,ఏదైనా విషయం గురించి చర్చించడానికి రచ్చబండలు చుట్టూ ఎత్తయిన కొండలు, వాగులు, వంకలు, చుట్టూ అలుముకున్న పచ్చనివృక్షాలు, వాటికి ఉన్న పిచ్చుకగూళ్ళు ఎంత అనుకున్నా తక్కువే , పట్టణాలు అన్ని పల్లెల నుంచి పుట్టుకొచ్చినవే అనే నానుడి కూడా ఉంది.
ఎప్పటికీ కనుమరుగు కాని అందం పల్లెల సొంతం,ఈ పల్లెల్లో నివసించే వారి ఆయుష్షు కూడా పెరుగుతుందని భావిస్తారు. అయితే మనం ఆలోచించాల్సిన విషయం ఒకటుంది అదేంటంటే రాను రాను పల్లెలు వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి దానికి కారణం మనుషుల ఆలోచనా విధానాలు, పెరుతున్న సాంకేతికత, పారిశ్రామికరణ, పర్యావరణ కాలుష్యము, అవసరాలు, నిరుద్యోగం ఇలా చాలా ఉన్నాయి, కానీ వాటి పర్యావసానాలు చాలా ప్రమాదకరంగా మారి పల్లె వాతావరణాన్ని మనుషుల మధ్య బంధాలను దెబ్బతిస్తున్నాయి.
పల్లెటూళ్ళు భారతదేశానికి గుండెకాయ లాంటివి, పల్లెటూళ్ళలోనే అచ్చమైన, స్వచ్ఛమైన భారతీయ సంస్కృతి ప్రతి బింబిస్తుంది. మనిషి ఎంత అభివృద్ధిని సాధించినా బాల్యంలోని గుర్తులన్నీ అతని మనసులో పదిలంగా ఉంటాయి. అందుకే కేరింతలతో భూమిమీద పడినప్పుడే పుట్టి పెరిగిన ఊరితో అతనికి సంబంధం ఏర్పడుతుంది. కొనవూపిరి పోయేవరకు ఊరితో ఆ అనుబంధం కొనసాగుతూనే వుంటుంది.
అమ్మఒడి, చదువుకున్న బడి, ఊరిలోని గుడి అన్నీ అతని జీవితంలో కలకాలం మంచి మధుర స్మృతులుగా మిగిలిపోతాయి. అవకాశాలు లేక అవసరాల కోసం మనిషి ఎంత దూరం వెళ్ళినా మనసెప్పుడూ అమ్మవైపు, ఊరివైపు లాగుతూనే ఉంటుంది. స్వచ్ఛమైన ఊరిగాలి పీల్చాలని, కమ్మనైన అమ్మ ప్రేమ పొందాలనీ, బాల్యమిత్రులను కలుసుకోవాలని మనసుపడే ఆరాటాన్ని చెప్పడానికి మాటలు చాలవు,
బతుకుతెరువు కోసం, విద్యార్జన కోసం వున్న ఊరు వదిలి ఎంతోమంది పట్టణాలకు వలసవచ్చి స్థిరపడ్డారు. వివిధ సందర్భాలలో పట్టణ పరిస్థితుల్లో ఇమడలేక ఉన్న ఊరుకు తిరిగి వెళ్లలేక నలిగిపోతుంటారు. కన్నతల్లి లాంటి ఉన్న ఊరు జ్ఞాపకాలను మర్చిపోలేక మళ్ళీ ఆ అనుభూతులను, అనుబంధాలను
తిరిగిపొందాలని తపించిపోతుండటం సహజం.
ఒకప్పుడు పచ్చదనానికి ప్రకృతికి నిలయాలుగా ఆత్మీయానుబంధాలకు ప్రతీకలుగా ఉన్న పల్లెటూళ్ళు రాను రాను వాటి సహజత్వాన్ని కోల్పోతున్నాయి.




### వ్యవసాయం:

వ్యవసాయం పల్లెల ప్రధానవృత్తి. రైతు దేశానికి వెన్నెముక. ఏడాది పొడవునా ఏదో ఒక రకమైన వ్యవసాయ పనులతో తీరికలేకుండా ఉంటారు. ఎద్దులకు కట్టిన చిరుగంటలు గణగణ మోగు తుండగా బళ్ళను తోలుకుంటూ పొద్దు పొడవకముందే పొలాలకు వెళ్లే వ్యవసాయదారులు మన పల్లెలకు నిజమైన అలంకారాలు. అందుకే మట్టిని నమ్ముకున్న ప్రతీ వ్యవసాయదారుడి బ్రతుకు మట్టి తోనే ముడిపడి ఉంటుంది.
వ్యవసాయం రైతుకు ఊపిరి,రోజంతా వ్యవసాయం చేస్తూ గడపడంలోనే రైతులు తమ ఆనందాన్ని వెతుక్కుంటారు. ఎత్తుపల్లాల భూమిని చదునుచేసి సోమరితనం లేకుండా సాగుచేయడం అంతే భూమితో కష్టం సుఖం చెప్పుకున్నట్లుంటుంది అనడం రైతుకూ భూమికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తుంది. తరతరాలుగా అన్నిబంధాలూ, అనుబంధాలూ రైతులకు మట్టితోనే. కాబట్టే వ్యవసాయం పల్లెల రైతులకు ప్రధానమైన వృత్తి మాత్రమే కాకుండా వాళ్ళ జీవనంలో అంతర్భాగంగా కలిసిపోయింది.

### బాల్య స్మృతులు:

ఊరినీ, ఊరిలోనీ పరిసరాలనూ, కలిసి తిరిగిన వ్యక్తులనూ, స్నేహితులను, సన్నిహితులను, గుడినీ, బడినీ ఇలా ఊరిలోని అణువణువుతో వున్న అనుబంధాన్ని, అవి మిగిల్చిన అనుభూతుల్ని ఏ ఒక్కరూ మర్చిపోలేరు.
'ఊరంటే అమ్మచెంగుతో , ముఖం తుడుచుకున్నంత ఊరట'
'ఊరంటే అమ్మ చేతి గోరు ముద్ద'
ఊరంటే నాన్నచేయి పట్టుకుని అందరివైపు ధీమాగా చూస్తూ ముందుకు నడిచిపోవడం కడిగిన ముత్యంలా, కల్పవృక్షంలా మన అవసరాలన్నీ తీరుస్తూ ముందుకు నడిపించే ఊరి అనుబంధాలకు అపురూపమైన కానుక అమ్మ. అమ్మచెంగు, నాన్న చెయ్యి అన్నీ వ్యక్తి ఎంత ఎదిగినా ముందుకు నడిపిస్తూనే ఉంటాయి. అమాయకత్వం కలబోసిన కొంటెతనం వ్యక్తిత్వానికి బాటలు వేస్తుంది.
పల్లెప్రజల జీవితం ప్రకృతితో ఎంతగా ముడివేసుకుని ఉంటుందో , సెలయేళ్లు, పిల్లగాలులు, వెన్నెల, ఊరికే కొత్త శోభను చేకూర్చే కోయిల పాట, ఆకు చాటు పువ్వు ఇవన్నీ కలిసి ఊరి ప్రకృతి శోభను మరింత ఇనుమడింపజేస్తున్నాయి. పల్లెప్రజల ఆలోచనలు, ఊహలు అన్నీ ప్రకృతితో ముడిపడి వుంటాయి
వ్యక్తి జీవితంలో బాల్యం ఒక మధురస్మృతి. వ్యక్తిగా ఎంత ఎదిగినా బాల్యస్మృతులు విడిచిపెట్టవు. చిన్ననాటి ఆటలు, పాటలు, గోరుముద్దల్లో కనిపించే అమ్మ అనురాగం, చిన్నతనంలో చెయ్యి పట్టుకుని నడిపించే నాన్న నిగ్రహం కళ్ళముందు కదులుతాయి.
అమ్మ తినిపించే గోరుముద్దలు , ఆకాశంలో చందమామ మామిడితోటలో ఈతకొట్టే బావులు.
ఆకాశం ఉరిమినా, మెరుపులు మెరిసినా బాల్యం ఆనందంతో కేరింతలు కొడుతుంది. ఎండాకాలంలో ఆకల్ని కూడా మర్చిపోయి మామిడి తోటల్లో తిరిగిన బాల్యం మధురానుభూతికి లోనుచేస్తుంది.
బాల్యంలోని చిలిపితనానికి చిన్నతనంలో చేసే అల్లరులకి హద్దులుండవు. వాన వస్తుంటే బడి ఎగ్గొట్టి కాగితాలతో పడవలు చేసి అవి ఆ నీటిలో తేలుతుంటే చిన్నపిల్లల ఆనందానికి అంతే ఉండదు. బడికి సెలవు వస్తే వారికి పండుగ వచ్చినంత సంతోషం. గడ్డివాములు ఎక్కుతూ దిగుతూ అలుపు వచ్చినపుడు సినిమా కబుర్లు చెప్పుకుంటూ గడిపే ఆ రోజులు ప్రతీ వ్యక్తి జీవితంలో తిరిగిరాని జ్ఞాపకాలుగా నిల్చిపోతాయి.

### సహజీవనం-ఆప్యాయతలు

పల్లెటూళ్ళు సహజీవనానికి అనురాగ ఆప్యాయతలకు చిహ్నాలు. సంప్రదాయంతో పాటు సంస్కృతిని కూడా పల్లెజీవనం అలవాటు చేస్తుంది. ఒకతరం నుండి ఇంకొక తరానికి సామాజిక వారసత్వాన్ని అందించడంలో పల్లెటూళ్ళు పోషించే పాత్ర మరువలేనిది. అందుకే పల్లెటూరి మనుషుల మధ్య బంధాలు ఈర్ష్యాద్వేషాలకతీతంగా అన్యాయాక్రమాలకు దూరంగా అన్యోన్యతను పెనవేసుకుని ఉండేది .
సహజీవనం అనేది పల్లెల్లో కనిపించే ముఖ్యాంశం. ఈర్ష్యలు, ద్వేషాలు, అన్యాయాలు, అక్రమాలన్నింటికీ దూరంగా కలిసివుంటే కలదు సుఖం అనేదానికి ప్రతిబింబంగా పల్లెటూళ్ళు అలరారుతుండేవి. సాదాసీదాగా కనిపించే పల్లెలు సహజ సౌందర్యంతో ప్రకాశిస్తాయి. ఇతరుల కష్టాలలో సుఖాలలో పాలుపంచుకోవడం పల్లెజనుల ప్రత్యేకత.
కొత్తాపాత, చిన్నాపెద్దా అనే తేడాలేకుండా కలుపుగోలుతనంగా ఉండడం ..మిగతా 6లో



# కనుమరుగవుతున్న పల్లెటూరి లోగిళ్లు



5 పేజీ తరువాయి...

పల్లెప్రజల స్వచ్ఛమైన నైజం. ఎంత తెలియని మనిషి ఊళ్ళోకి వచ్చిన తాగడానికి నీళ్ళిచ్చి కుశలమడిగే ఆనాటి సంబంధాలన్నీ మనిషి చెట్టుకు అల్లుకున్న మమకార తీగలుగా వుండేది. అచ్చమైన పల్లెలు స్వచ్ఛమైన మనుషులు, మమతాను రాగాలకు ప్రతీకలుగా వుండేవి.

### ఆటపాటలు:

చిన్నతనంలో పల్లెటూళ్లలో మనకు కనిపించే దృశ్యం, తరతరాల నుండి వారసత్వంగా వస్తున్న సంపద ఆటలు. ఆటలు శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయి. ఈ ఆటలు కూడా పండుగల వలె సంస్కృతీ సంప్రదాయాలను ఆచారవ్యవహారాలను ప్రతిబింబిస్తాయి. భారతదేశం ఆటపాటలకు పుట్టినిల్లు. పల్లెల్లో పెరిగే పిల్లలు నిత్యం ప్రకృతితో ఆడుకుంటూనే ఉంటారు. చెట్టూపుట్టా గట్టూ కాలువా అన్నీ వాళ్ళ ఆటలకు స్థలాలే. తీరొక్కా ఆటపాటలా మధ్య తీర్చిదిద్దితివి నన్ను అని చెప్పడం పల్లెటూళ్లలో పిల్లలు ఆటలకు ఎంత సన్నిహితంగా ఉన్నారో, ఉగ్గుపాలతోనే ఇటువంటి వాటిపట్ల ఎంత మక్కువ కలిగి ఉంటారో , బాల్యాన్ని భవిష్యత్తులో కూడా మనముందుంచేవి ఆటలు. ఎండా, వానా, వెన్నెల ఏవైనా చిన్నపిల్లలకు సమానమే. ఎండను సైతం లెక్కచేయకుండా పొలాలలో బిళ్లంగోడు ఆడడం, చెడుగుడు, చిర్రగొనే, గోళీలాటలు మొదలగునవన్నీ వారికి ఉత్సాహంతో పాటు చురుకుదనాన్ని, తెలివితేటలను కూడా ఇస్తాయని చెప్పడం అతిశయోక్తి కాదు.

### పండుగలు -జాతరలు:

ఆటపాటల తర్వాత పల్లెల్లో కనిపించే మరొక ముఖ్య విషయం పండుగలు. దీనిలోనే జాతరలు కూడా ఆయా సందర్భాలను బట్టి నిర్వహిస్తుంటారు. భారతదేశంలో హిందూమతం తరతరాలుగా ఉన్న మతం. అన్ని మతాల్లో పండుగలు ఉన్నా ఇతరులకంటే హిందువులకే ఎక్కువ పండుగలున్నట్లు తెలుస్తుంది. కాబట్టే పండుగలు, ఉత్సవాలు, జాతరలు మొదలగు వాటిని పల్లెల్లో నెలకొన్న ఆహ్లాదకర, సామరస్య వాతావరణానికి నిదర్శనంగా చెప్పవచ్చు. కుల మతాలకు అతీతంగా వేడుకలను, పండుగలను జాతరులను, గ్రామ దేవతా జాతరలను ఏకమత్యంగా జరుపోవడం పల్లెల్లో చాలా ప్రత్యేకం.
ప్రతీ ఊరి చివరలో చెట్టుకింద గట్టుకింద చెరువుగట్టు మీదా గుళ్ళు మనకు కనిపిస్తుంటాయి. నాలుగు బండరాళ్లను ఏర్పాటుచేసి
అందులో గ్రామదేవతలను ఉంచి పూజించడం పల్లెటూళ్ళల్లో కనిపించే ఇంకొక అంశం. తమ గ్రామాలను నిత్యం కొంతమంది దేవతలు కాపాడుతుంటారని, అపాయమూ, రోగమూ రాకుండా రక్షిస్తుంటారని వారి నమ్మకం. అందుకనే పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ, నూకాలమ్మ, పెద్దమ్మ మొదలగు దేవతలకి చిన్నచిన్న గుళ్ళు ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేస్తుంటారు. పల్లెటూళ్ళు స్వచ్ఛతకి, అమాయకత్వానికి, అనుబంధానికి ప్రతీకలుగా భావించవచ్చు. అంతేగాక పచ్చని ప్రకృతికి నిలయంగా ఉండడంతో పాటు మంచినీరు, మంచి ఆహారం వంటి సదుపాయాలకు కూడా పల్లెటూళ్ళు నిలయాలుగా ఉంటున్నాయి. పల్లె తల్లిలాంటిది. తెలుగుదనానికి మూర్తీభవించిన ప్రతిరూపం. చిన్నప్పటి ఆప్యాయతలు, అనుబంధాలు, సహజ ప్రకృతి దృశ్యాలు, స్నేహాలు..
మారుతున్న కాలంతో పాటు ఆధునీకరణ, సంకేతికత, పారిశ్రామికరణ వంటి వాటి వల్ల పల్లెల్లో సహజ వనరుల క్షీణత ,అలాగే
కుటుంబ బంధాల విషయంలో డబ్బు పాత్ర అధికం అవుతున్నప్పటి నుంచి మనుషుల మధ్య స్వార్ధం పెరిగి ఈర్ష్య, అసూయ, ద్వేషం ఆవహించి విలువలని మరిచి మనిషి జీవనం సాగిస్తున్నాడు.

### పల్లెటూరి సహజ ప్రకృతి వనరుల కనుమరుగు:

ఒకప్పుడు పల్లెలు ప్రకృతి మాధుర్యంతో నిండి ఉండేవి. పొలాలు, గోదావరి, కృష్ణా వంటి నదులు, చెరువులు , కాల్వలు,పచ్చని కొండలు, వెన్నెల రాత్రుల్లో తడిమే గాలులుఇవి అన్నీ పల్లెటూరి ప్రత్యేకతలు. కానీ మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న జనాభాతో పాటు పారిశ్రామికరణ వంటివి రావడంతో పల్లెల్లో సహజ వనరులు తగ్గిపోతున్నాయి.

### వ్యవసాయ మార్పులు:

సంప్రదాయ , పాత వ్యవసాయ విధాన స్థానంలో రసాయన ఎరువులు, పురుగుమందులతో నిండిన కొత్త వ్యవసాయ విధానాలు వచ్చాయి. పెట్రోలు ఇంజన్ల వల్ల వ్యవసాయ పనులు సులభమయ్యాయి కానీ మట్టి నాణ్యత తగ్గిపోయింది. అంతేకాదు, గణనీయంగా చెట్లు నరికివేయడం, వ్యవసాయ భూములను ఇంటి స్థలాలుగా మార్చడం వల్ల ప్రకృతి అందాలు హరించక పోతున్నాయి.

### నీటి వనరుల క్షీణత:

ఒకప్పుడు గ్రామాల్లో చెరువులు, కుంటలు నీటితో నిండేవి. ఇవి వర్షపు నీటిని నిల్వ చేసేందుకు, భూగర్భజలాలను సమృద్ధిగా ఉంచేందుకు సహాయపడేవి.



కానీ ఆధునిక నిర్మాణాల కారణంగా వీటి సంఖ్య తగ్గిపోయింది. బోర్లు పెరగడం, చెరువులను భూసేకరణతో నాశనం చేయడం వల్ల గ్రామాల్లో నీటి కొరత పెరిగింది.

### వాతావరణ మార్పులు

సహజంగా పల్లెల్లో ఉండే వెచ్చని అనుబంధాన్ని, ప్రకృతి అందాన్ని పరిశ్రమల ధూళి, పెరిగిన ఉష్ణోగ్రతలు దెబ్బతీస్తున్నాయి. అడవులు నరికివేయడం వల్ల వర్షపాతం తగ్గి, మూడు, నాలుగు దశాబ్దాల క్రితం ఉన్న పచ్చదనం ఇప్పుడు కనుమరుగైపోతోంది.

### మానవ సంబంధాల మార్పులు

ప్రకృతి అందాల మార్పుతో పాటు మనుషుల మధ్య ఉన్న అనుబంధాలు కూడా మారిపోయాయి

### మౌలిక జీవనశైలి మార్పులు:

అంతకుముందు పల్లెటూరి జీవితం అనేది ఒక కుటుంబంలా ఉండేది. ప్రతి ఇంటి మధ్య అనుబంధం గట్టిగా ఉండేది. ఏదైనా మంచి, చెడు జరిగినప్పుడు అందరూ కలిసి ఉండేవారు. కానీ ఆధునికత, సాంకేతికత,నగరీకరణ పెరిగే కొద్దీ ఈ అనుబంధాలు తగ్గిపోతున్నాయి.

### వలసలు, ఉపాధి మార్పులు:

పట్టణాలలో ఉపాధి అవకాశాలు పెరగడంతో గ్రామీణ ప్రజలు పెద్దఎత్తున వలస వెళ్తున్నారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు నడిచేవి. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరూ స్వతంత్ర జీవనాన్ని కోరుకుంటున్నారు. దాంతో కుటుంబ అనుబంధాలు చీలిపోతున్నాయి. పండుగలు, ఉత్సవాల్లోనూ కలిసే సాంప్రదాయం కూడా తగ్గిపోతోంది.

### సాంకేతికత ప్రభావం:

నేటి కాలంలో సోషల్ మీడియా, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్లు ప్రజల మధ్య సంభాషణను తగ్గించాయి. ఒకే ఇంట్లో ఉండే వారు కూడా వ్యక్తిగత జీవన విధానాన్ని మించిన సంబంధాలను కొనసాగించలేకపోతున్నారు. ఈ పరిణామం గ్రామీణ జీవనశైలికి కొత్త సవాళ్లను తెస్తోంది.
ఈ సమస్యలను ఎదుర్కోవడానికి కొన్ని మార్గాలను అవలంబించాలి:

### పర్యావరణ పరిరక్షణ:

చెట్లను నరికే బదులుగా కొత్తగా నాటాలి,చెరువులను కాపాడాలి.
పారిశ్రామిక కాలుష్యం తగ్గింపు:
గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించాలి.

### సంబంధాలను పునరుద్ధరించుకోవడం:

ఉత్సవాలు, పండుగలు, కుటుంబ సమావేశాల ద్వారా బంధాలను బలపరచుకోవాలి.

### గ్రామీణ అభివృద్ధి:

యువత గ్రామాల్లోనే ఉపాధి పొందేందుకు మంచి అవకాశాలను అందించాలి. గ్రామాల్లో ప్రజలు ప్రకృతిని పూజిస్తారు మనుషులను ప్రేమిస్తారు కానీ మారుతున్న కాలానికి కొనసాగింపుగా గ్రామాల్లో సహజ వనరులు కలుషితమై అంతరించిపోవడం , అలాగే మనుషుల మధ్య స్వార్ధం పెరిగి అనుబంధాలు తగ్గిపోవడం, అవసరాల కోసం మాత్రమే మనిషి జీవించడం వలన నేటి ప్రపంచం కలుషిత వలయంలో సాగుతుంది..
పల్లెటూరి అందాలు కనుమరుగైపోతున్నాయి అంటే మన సంస్కృతిలో మార్పులు వస్తున్నాయని అర్థం. కానీ మన పూర్వీకుల జీవన విధానంలో ఉన్న మంచి విలువలను, ప్రకృతి పరిరక్షణ విధానాలను మనం కొనసాగించాలి. ఆధునికతను స్వీకరించాలి కానీ పాత సంప్రదాయాలను పూర్తిగా విస్మరించకూడదు. మన భవిష్యత్ తరాలకు పచ్చని పల్లెలను అందించగలిగి, మానవ సంబంధాలను మరింత బలపరచగలిగితే, అదే నిజమైన అభివృద్ధి అవుతుంది.
పచ్చని పల్లెలే భారతావనికి మణిహారాలు..



**జి. అజయ్ కుమార్**
**కాలమిస్ట్**